# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

శనివారం 4 నవంబర్ 2023
SATURDAY NOVEMBER 4, 2023

NIZAMABAD

పేజీలు PAGES : 12


వేదికపై డ్యాన్స్ చేస్తున్న మంత్రి వేముల, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు



లోపలి పేజీల్లో

**నవనాథపురంలో** ప్రభం'జనం'.. సిద్దులగుట్ట చెంతన విరబూసిన గులాబీవనం.. బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు వెల్లువెత్తిన ప్రజాభిమానం.. ప్రజానీకం ఉత్తుంగ తరంగమై తరలిరాగా, ఆర్మూర్‌లో కేసీఆర్ సభ దిగ్విజయవంతమైంది. జన సునామీని చూసి ముఖ్యమంత్రి కేసీఆర్ మురిసిపోయారు. ఇది జనమా.. ప్రభంజనమా అని అచ్చెరువొందారు. ఆర్మూర్ అంతా ఇక్కడే ఉన్నదా అన్నట్లు అనిపిస్తున్నది. ఈ జనాలను చూస్తే జీవన్‌రెడ్డి గ్యారంటీగా భారీ మెజార్టీతో గెలవడం ఖాయమనిస్తోందని కేసీఆర్ అన్నారు. ఎన్నికల వేళ అప్రమత్తంగా ఉండాలని, అభ్యర్థితో పాటు పార్టీని కూడా చూసి ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. ఎర్రజొన్న రైతులపై కాల్పులు జరిపించిన కాంగ్రెస్‌ను నమ్మొద్దని పాత జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది. మరోవైపు, జన ప్రభంజనాన్ని చూసి ప్రతిపక్షాల్లో గుబులు మొదలైంది.

– నిజామాబాద్, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)




# ఇది జనమా..
# ప్రభంజనమా?

- ఆర్మూర్ అంతా ఇక్కడే ఉన్నట్లున్నది
- జీవన్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం
- ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్
- జన సంద్రాన్ని చూసి మురిసిపోయిన ముఖ్యమంత్రి
- ఎర్రజొన్న రైతులపై కాల్పులు జరిపించింది కాంగ్రెస్సే
- ఆ పార్టీకి అవకాశమిస్తే
- మళ్లీ గోసవడుడే
- ఆగం కావొద్దు.. ఆలోచించి ఓటేయాలని పిలుపు
- సభ సూపర్ సక్సెస్ కావడంతో ఆనందంలో గులాబీ శ్రేణులు




అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్



ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన అశేష జనవాహిని

## నామినేషన్ల పర్వం షురూ

- పదో తారీఖు వరకు నామినేషన్ల స్వీకరణ
- తొలిరోజు తొమ్మిది దాఖలు
- నేడు నామినేషన్ వేయనున్న స్పీకర్ పోచారం
- భారీ ర్యాలీకి ఏర్పాట్లు

-వివరాలు 3లో..



కాంగ్రెస్, బీజేపీకి ఓటు వేస్తే

## బతుకులు చీకటే

- సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోతో ప్రజలకు మరింత మేలు
- బీఆర్ఎస్‌కు ఓటేసి ఆశీర్వదించండి
- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- ఎన్నికల ప్రచారం ప్రారంభం

-వివరాలు I లో..

గుమ్మిర్యాల్‌లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి వేముల

